ఈనాడు
విశాఖపట్నం
శనివారం 19 మార్చి 2011 12 పేజీలు

# పర్యావరణాన్ని విస్మరిస్తే మనుగడకే ముప్పు

నర్సీపట్నం: ఇక్కడికి సమీపంలోని పెదపేట గ్రామంలో 'సమిధ' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

డెక్కన్ డెవలప్‌మెంటు సొసైటీ ఆధ్వర్యంలో దీన్ని చేపట్టారు. మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లకుండా అందరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని సమిధ సంస్థ కార్యదర్శి వీరభద్రరావు కోరారు. దీనిపై తాము గ్రామాల్లో పది రోజులపాటు జన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

సాక్షి 24|7
విశాఖపట్నం
శనివారం 19-3-2011

## జీవ వైవిధ్యంపై అవగాహన సదస్సు

నాతవరం, న్యూస్‌లైన్: సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదగొలుగొండపేట గ్రామంలో జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా 'జీవవైవిధ్యం-పరిరక్షణ' అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో జీవవైవిధ్య పరిరక్షణ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రామ్మోహన్, కళావతి, ప్రసన్న, రమణమ్మ, నాయుడు, గణేష్, దేముడు తదితరులు పాల్గొన్నారు.

31/03/2011

ఈనాడు
విశాఖపట్నం

## ప్లాస్టిక్‌ను దూరం చేస్తే మేలు

శరభవరం(రోలుగుంట), న్యూస్‌టుడే: ప్రస్తుతం సమాజంలో విచ్చలవిడిగా వినియోగిస్తున్న ప్లాస్టిక్‌ను దూరం చేస్తేనే పర్యావరణానికి మేలు చేకూరుతుందని సంఘమిత్ర డెవలప్‌మెంట్ అసోసియేషన్(సమిధ) సంస్థ కార్యదర్శి వీరభద్రరావు పేర్కొన్నారు. మండలంలోని శరభవరంలో జీవవైవిధ్యం-పరిరక్షణ అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో వీరభద్రరావు ప్రసంగించారు. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ(హైదరాబాద్), భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖల సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శరభవరం గ్రామ సర్పంచి ఎర్రుబాబు ముఖ్య అతిథిగా వ్యవహరించారు. ఇదే తరహా సదస్సులు మండలంలోని కొమరవోలు, అడ్డసరం, రోలుగుంట, కె.నాయుడిపాలెం, వడ్డిప తదితర గ్రామాల్లో నిర్వహించామని వీరభద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రెడిట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గీతాజ్యోతి సిబ్బంది కళావతి, సత్యనారాయణ, ప్రసన్న తదితరులు హాజరయ్యారు.

విశాఖపట్నం
ఆంధ్రప్రభ
గురువారం 31 మార్చి 2011
● 16 పేజీలు

## జీవ వైవిధ్యం..పరిరక్షణపై సదస్సు

నర్సీపట్నం, మార్చి 30 (కెఎన్ఎన్) : రోలుగుంట మండలంలో వి.శరభవరం గ్రామంలో
సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా
రైతులతో జీవవైవిధ్యం పరిరక్షణ అను అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ
కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఆర్.ఎర్రిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ
ప్రాముఖ్యత వివరించారు. అలాగే సంస్థ కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ మనిషి
జీవితంలో విడదీయలేని సంబంధం ఏర్పరచుకున్న ప్లాస్టిక్‌ను దూరం చేసినప్పుడు కొంత
వరకు పర్యావరణమునకు మేలు జరుగునని, అదే విధంగా నేడు జీవవైవిధ్యం
అంతరించిపోవుచున్నదని దీని వలన భవిష్యత్తు తరాలకు చెప్పుకోవడానికి చరిత్ర లేకుండా
పోవునని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.
అనంతరం ఈ కార్యక్రమానికి డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ హైదరాబాదు మరియు భారత
ప్రభుత్వ పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖవారి సహకారంతో నిర్వహించుట
జరిగిందన్నారు. కార్యక్రమంలో క్రెడిట్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గీతాజ్యోతి మరియు సంస్థ
సిబ్బంది కళావతి, సత్యనారాయణ, ప్రసన్నలు పాల్గొన్నారు.

విశాఖపట్నం
ఆంధ్రప్రభ
శనివారం 19 మార్చి 2011 ● 16 పేజీలు

పర్యావరణ పరిరక్షణతోనే
మానవ మనుగడ

### జీవవైవిధ్యం..పరిరక్షణపై

# అవగాహన సదస్సు

**నర్సీపట్నం, మార్చి 18 (కెఎన్ఎన్) :** స్థానిక సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదపేట గ్రామంలో జాతీయ పర్యావరణం జాగృతి కార్యక్రమంలో భాగంగా రైతులతో జీవ వైవిధ్యం పరిరక్షణ అను అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ హైదరాబాదు మరియు భారత్ ప్రభుత్వ పర్యావరణ, అటవీ శాఖవారి సౌజన్యంతో మూడు మండలాల్లో 15 గ్రామాల్లో పది రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రణాళిక తయారు చేయడం జరిగింది. దీనిలో భాగంగా పెదపేట గ్రామంలో సంస్థ కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణలో జీవ వైవిధ్యం పరిరక్షణ చాలా ముఖ్యపాత్ర పోషిస్తుందని నేడు అనేక రకాల జీవ జాలము మరియు అనేక రకముల వృక్షములు, జంతువులు కనుమరుగైపోతున్నాయని, దీనికి కారణం మన జీవన విధానం అభివృద్ధి చేసుకొనుట వలన సుఖవంతమైన జీవనం సాధించుటకు మనిషి అలవాటు పడినందు వలనే ప్రకృతికి విరుద్ధంగా అనేక కార్యక్రమాలు చేపట్టుట వలన పర్యావరణంలో అనుకోని మార్పులు చేపట్టడానికి సంస్థ ఎంతో కృషి చేస్తుందని ప్రోగ్రాం అధికారి సి.రామ్మోహన్ అన్నారు. ఈ కార్యక్రమానికి రోలుగుంట మండల గ్రామాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సంపుటి : 12 సంచిక : 227 మార్చి 19 శనివారం 2011

సంచలన వార్తాపత్రిక

లీడర్

# సమిధ ఆధ్వర్యంలో పర్యావరణ జాగృతి కార్యక్రమం

రోలుగుంట, మార్చి 18 (న్యూస్‌లీడర్): స్థానిక సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలో పెదపేట గ్రామంలో జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా రైతులతో జీవన వైవిధ్యం - పరిరక్షణ అను అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ హైదరాబాద్ మరియు భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ శాఖ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డి. వీరభద్రరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో జీవన వైవిధ్యం పరిరక్షణ చాలా ముఖ్యమైనదని, నేడు అనేక రకముల జీవరాశులు మరియు అనేక రకాల వృక్షాలు కనుమరుగు అవుతున్నాయని దీనికి కారణం మన జీవన విధానం అభివృద్ధి చేసుకోవటం వలన, సుఖవంతమైన జీవనం సాగించేందుకు మనిషి అలవాటు పడడం వల్ల ప్రకృతికి విరుద్ధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల పర్యావరణంలో అనుకూల మార్పులు సంభవించి నేటి మానవునికి అనేక రకముల సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని, మనిషి నిత్యం పర్యావరణ పరిరక్షణలో కీలకపాత్ర పోషించాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రోగ్రాం అధికారి రామ్మోహన్, సంస్థ సిబ్బంది కళావతి, ప్రసన్న, రమణమ్మలు మరియు నాయుడు, గణేష్, దేముడు పాల్గొన్నారు. రానున్న పది రోజులు కూడా మండలంలో పలు గ్రామాల్లో చైతన్యకార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగిస్తామని కార్యదర్శి వీరభద్రరావు తెలిపారు.

239 మార్చి 31 గురువారం 2011

సంచలన వార్తాపత్రిక

లీడర్

# పర్యావరణాన్ని కాపాడుదాం

రోలుగుంట మార్చి 30 (న్యూస్‌లీడర్): మండలంలో వి.సరభవరంలో స్థానిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పర్యావరణ పరిరక్షణ శాఖ మరియు డెక్కన్ డెవ్‌లప్‌మెంటు సొసైటీ హైదరాబాద్ వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అధితిగా పాల్గొన్న సర్పంచ్ ఆర్ ఎర్రిబాబు మాట్లాడుతూ కంపెనీలు జాతీయ రహదార్ల విస్తరణ పేరుతో ఏళ్ల తరబడివున్న మహా వృక్షాలను తరలించి వాటి స్థానంలో మొక్కలు నాటకుండా పర్యావరణంలో పెను మార్పులకు దోహద పడుతున్నారని ప్రజలు ఈ విషయాన్ని నించి ప్రతీ ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని వరణాన్ని కాపాడితే మన పిల్లల రాబోవు తరాలకు మనుగడ ంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సమిధ కార్యదర్శి డి. ద్రరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై జిల్లాలో మండలాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని లుగుంట మండలంలో కొమరవోలు, కె.నాయుడుపాలెం, అద్దపరం, వడ్డిపా, రోలుగుంట గ్రామాల్లో పర్యావరణపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు: ఈ కార్యక్రమంలో క్రెడిట్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి గీతాజ్యోతి, సంస్థ సిబ్బంది కళ, సత్యనారాయణ, ప్రసన్న పాల్గొన్నారు.

ఈనాడు
విశాఖపట్నం
ఆదివారం 17 ఏప్రిల్ 2011 16 పేజీలు


శరభవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## జీవ వైవిధ్య పరిరక్షణపై ర్యాలీ

**శరభవరం(రోలుగుంట), న్యూస్‌టుడే:** మండలంలోని శరభవరంలో పర్యావరణ పరిరక్షణపై శనివారం ఉదయం అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోలుగుంటకు చెందిన సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ పురాతన పంటలతో పలు రకాల ఆహార ఉత్పత్తులను తయారు చేయవచ్చునని తెలియచేశారు. రైతులు విత్తనాలను నిల్వ చేయడం మానేశారన్నారు. ఫలితంగా ఇతర కంపెనీలపై ఆధారపడాల్సి వస్తుందన్నారు. తద్వారా పంటల్లో ఆశించిన దిగుబడులను సాధించలేకపోతున్నారని ఆయన వివరించారు. అలాగే రైతులు కష్టపండి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు. ఇందుకు జీవ వైవిధ్యం ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో సమిద సిబ్బంది కళా, ప్రసన్న, రమణమ్మ, ప్రాజెక్టు అధికారి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

31/03/2011

ఈనాడు
విశాఖపట్నం

## ప్లాస్టిక్‌ను దూరం చేస్తే మేలు

శరభవరం(రోలుగుంట), న్యూస్‌టుడే: ప్రస్తుతం సమాజంలో విచ్చలవిడిగా వినియోగిస్తున్న ప్లాస్టిక్‌ను దూరం చేస్తేనే పర్యావరణానికి మేలు చేకూరుతుందని సంఘమిత్ర డెవలప్‌మెంట్ అసోసియేషన్(సమిద) సంస్థ కార్యదర్శి వీరభద్రరావు పేర్కొన్నారు. మండలంలోని శరభవరంలో జీవవైవిధ్యం-పరిరక్షణ అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో వీరభద్రరావు ప్రసంగించారు. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ(హైదరాబాద్), భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖల సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శరభవరం గ్రామ సర్పంచి ఎర్రుబాబు ముఖ్య అతిథిగా వ్యవహరించారు. ఇదే తరహా సదస్సులు మండలంలోని కొమరవోలు, అడ్డసరం, రోలుగుంట, కె.నాయుడిపాలెం, వడ్డిప తదితర గ్రామాల్లో నిర్వహించామని వీరభద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రెడిట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గీతాజ్యోతి సిబ్బంది కళావతి, సత్యనారాయణ, ప్రసన్న తదితరులు హాజరయ్యారు.

విశాఖపట్నం
ఆంధ్రప్రభ
శనివారం 19 మార్చి 2011 ● 16 పేజీలు

# పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

## జీవవైవిధ్యం..పరిరక్షణపై అవగాహన సదస్సు

**నర్సీపట్నం, మార్చి 18 (కెఎన్ఎన్) :** స్థానిక సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదపేట గ్రామంలో జాతీయ పర్యావరణం జాగృతి కార్యక్రమంలో భాగంగా రైతులతో జీవ వైవిధ్యం పరిరక్షణ అను అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ హైదరాబాదు మరియు భారత్ ప్రభుత్వ పర్యావరణ, అటవీ శాఖవారి సౌజన్యంతో మూడు మండలాల్లో 15 గ్రామాల్లో పది రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రణాళిక తయారు చేయడం జరిగింది. దీనిలో భాగంగా పెదపేట గ్రామంలో సంస్థ కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణలో జీవ వైవిధ్యం పరిరక్షణ చాలా ముఖ్యపాత్ర పోషిస్తుందని నేడు అనేక రకాల జీవ జాలము మరియు అనేక రకముల వృక్షములు, జంతువులు కనుమరుగైపోతున్నాయని, దీనికి కారణం మన జీవన విధానం అభివృద్ధి చేసుకొనుట వలన సుఖవంతమైన జీవనం సాధించుటకు మనిషి అలవాటు పడినందు వలనే ప్రకృతికి విరుద్ధంగా అనేక కార్యక్రమాలు చేపట్టుట వలన పర్యావరణంలో అనుకోని మార్పులు చేపట్టడానికి సంస్థ ఎంతో కృషి చేస్తుందని ప్రోగ్రాం అధికారి సి.రామ్మోహన్ అన్నారు. ఈ కార్యక్రమానికి రోలుగుంట మండల గ్రామాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆంధ్రభూమి
ఆదివారం
17 ఏప్రిల్ 2011

## సంప్రదాయ పద్ధతులతో విలువలు కాపాడుకోవాలి

రోలుగుంట, ఏప్రిల్ 16: పర్యావరణంలో జీవ వైవిద్యం ప్రాముఖ్యత ఎంతో ఉందని, సాంప్రదాయ పద్ధతులతో విలువలు కాపాడుకోవాలని సమిధ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వీరభద్రరావు సూచించారు. మండలంలోని శరభవరం గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. గతంలో విత్తనాలను రైతులంతా నిల్వ చేసుకునేవారని, ప్రస్తుతం విత్తన తయారీ కంపెనీలపై ఆధారపడడం అలవాటు పడ్డారని, దీని వలన పలు అవస్థలు పడుతున్నారని వివరించారు. సంస్థ సిబ్బంది కళ, ప్రసన్న, రమణమ్మ, ప్రాజెక్టు అధికారి రామ్మోహన్‌లు పాల్గొన్నారు.